విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అధికారులకు మంత్రి కాకాణి ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకోవాలని జిల్లా అధికారులను రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లాలో భారీ వర్షాలు స్థితిగతులపై కలెక్టర్ కె వి ఎస్ చక్రధర్ బాబు, జిల్లా అధికారులతో నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సమీక్ష సమావేశం రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నిర్వహించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి, మాగుంట లేఅవుట్, రామలింగాపురం రైల్వే అండర్ బ్రిడ్జిలలో నీరు నిలిచి రాకపోకలకు చాలా అంతరాయం కలిగిందని ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కావలి ప్రాంతంలో భారీగా వర్షం కురిసి ఇళ్ల లోకి నీరు వచ్చాయని అక్కడ నీటిని తొలగించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. దెబ్బతిన్న పంచాయతీ రాజ్, రహదారులు భవనాల రహదారులను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. దాదాపు మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున కూలికి పోయేవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారని వారిని ఆదుకోవాలన్నారు. వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. వర్షం తగ్గాక వ్యవసాయ ఉద్యాన శాఖల ద్వారా పంట నష్టం అంచనాలను తయారు చేసేందుకు సిద్ధం కావాలని, అవసరమైతే సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. వరద నీరు పంట పొలాల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్‌డిఆర్ పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ఎక్కడ అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ముఖ్యంగా పారిశుద్ధ్యము సజావుగా జరగాలని, ఎక్కడ మంచినీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ లైన్లు ఎక్కడా కూడా కిందికి జారి మనుషులు గానీ, పశువులు గాని ప్రమాదానికి గురికాకుండా అన్ని ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్లకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారి పరిధిలో తాజాగా నష్టం అంచనాలను సిద్ధం చేసి కలెక్టర్ ద్వారా నివేదిక పంపాల్సి ఉంటుందన్నారు. ఇటీవల ఓవల్ పాఠశాలలో చిన్నారి బాలికపై జరిగిన అత్యాచార సంఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని జిల్లాల్లో మరెక్కడ పునరావృతం కారాదని హెచ్చరించారు. జరిగిన సంఘటనపై లోతుగా విచారించి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని విద్య, పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. సంఘటన జరిగిన పాఠశాలను బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరల పాఠశాల నిర్వహణకు వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని సూచించారు. జిల్లాకు మరోసారి భారీ వర్ష సూచన ఉన్నందున జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం అందరూ అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం ఆర్ ఎస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కెవిఎస్ చక్రధర్ బాబు వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. సోమవారం మధ్యాహ్నం పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సైన్స్ ఫేర్ ను ప్రారంభించి ప్రదర్శనలను తిలకించి, వాటి విశేషాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభ పాటవాలకు ముగ్ధులైన కలెక్టర్, ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన రామాయణ ఘట్టాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ శీనా నాయక్, కమిషనర్ శివారెడ్డి, ప్రిన్సిపాల్ వి.చంద్రజ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల పరిశీలన

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: సీపీఐ ఆధ్వర్యంలో టిడ్కో గృహాలలో పరిశీలించారు. నాలుగు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల దాటికి నెల్లూరు భగత్ సింగ్ కాలనీ వద్ద ఉన్న టిడ్కోగృహాలు పూర్తిగా జలమయ్యాయి. అక్కడ సీపీఐ నాయకులు వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు వి.రామరాజు , నగర నాయకులు షేక్ ముక్తియార్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షాలతోనే టిడ్కో గృహాలలో నివశించే వారి స్థితి అగమ్యగోచరంగా తయారయిందన్నారు. పూర్తిగా ఇళ్ళలోకి నీరు వచ్చేసి , డ్రైనేజీ బ్లాక్ అయిపోయి వుందని, నీరు పూర్తిగా రోడ్ల మీద ప్రవహి స్తోందన్నారు. టిడ్కో సముదాయం పూర్తిగా నీటితో నిండిపోయి ఉందని , ఇక్కడ నివసించడానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించి టిడ్కో గృహాలలో సహాయ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ , రసూల్ , అలేఖ్ యాదవ్ , శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ శ్రీనువాసులు అన్నారు. సోమవారం మండలంలోని చుండి గ్రామంలో ఏఎన్ యం ప్రమీలా రాణి ఆచా కార్యకర్త తో కలిసి ఇంటింటి సర్వే చేస్తుండగా గ్రామంలో ఇద్దరు ముగ్గురు చిన్నారులకు కాళ్ల పై దద్దుర్లు ఉండటాన్ని గమనించిన ఏఎన్ యం ప్రమీలా రాణి డాక్టర్ శ్రీనివాసులు కి సమాచారం అందించడంతో హుటాహుటిన చుండిగ్రామం లోని చిన్నారులను పరీక్షించి మందులను అందజేసి పలురకాల చూచనలు సలహాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు వర్షాలు కారణంగా నీరు నిల్వఉన్న నీటిలో లార్వా పెరగడంవలన విషజ్వరాలు వస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు దోమకాటువలన డెగ్యూ, చికెన్ గున్యా వచ్చే ప్రమాదం ఉన్నందున దోమ తెరలు వాడాలని, కాసి చల్లార్చిననీటిని తాగాలని,ఇంటికిటికీలకు మెస్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.జ్వరం, విరోచనాలు, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు ఉంటే అశ్రద్ధ చేయకుండా డాక్టర్ ను సంప్రదించి వైద్య సేవలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ యం ప్రమీలా రాణి, ఆచా కార్యకర్త వరమ్మ తదితరులు పాల్గొన్నారు..

జగనన్న ఇల్లు - పేదలందరికీ కన్నీళ్లు: జనసేన

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: పేదలందరికీ పక్కా గృహాలు కట్టించి వారి జీవితాల్లో సొంతింటి కల నెరవేరుస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎ ఎస్ పేట మండల కేంద్రంలో లబ్ధిదారులకు సొంత ఇంటి కల ఎలా ఉన్నా కన్నీళ్లే మిగిల్చారని ఇది ప్రభుత్వం చేసిన మోసం అని జనసేన పార్టీ నాయకులుఎద్దేవా చేశారు. జగనన్న మోసం అనే హాష్ టాగ్ లైన్ తో జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఏ.ఎస్.పేట మండల ఇంచార్జ్ సయ్యద్ అక్బర్ బాషా,మండల ఉపాధ్యక్షుడు షేక్ రఫీ మండల యూత్ లీడర్ షేక్ కాలేషా ,కార్యకర్తలు,లోకి, అలీ అక్బర్, కళ్యాణ్ జన సైనికులతో కలిసి అనుమసముద్రం గ్రామంలో లబ్ధిదారులకు ఇచ్చిన జగనన్న కాలనీ స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు పక్కా ఇల్లు ఇస్తామని చెప్పి మూడేళ్లు గడిచిన ఇంతవరకు హామీ నెరవేర్చలేదన్నారు. జగనన్న లేఅవుట్లు ఆ పార్టీ నాయకులకు ఉపయోగపడ్డాయి కానీ పేదలకు ఇంతవరకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మండల కేంద్రంలో వందనాది మంది నిరుపేదలు ఇల్లు లేక బాడుగ ఇళ్లలో ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఏఎస్ పేట పంచాయతీలో ఉన్న పేదలకు పంచాయితీలో స్థలం చూపకుండా పక్క పంచాయితీలో సుమారు పది కిలోమీటర్ల దూరంలో కాలనీలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. ఏఎస్ పేటలో చిరు వ్యాపారాలు తోపుడుబండ్లు నడుపుకుంటూ జీవిస్తున్న వారు పక్క పంచాయితీలోకి వెళ్లి నివాసం ఉండమనడం ఎంతవరకు సమంజసం అన్నారు .అధికారుల నాయకుల అనాలోచిత వైఖరి వల్ల టౌన్ లో జగనన్న కాలనీ లేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి పేదలకు సొంతింటి కల నిజం చేయాలని వారు డిమాండ్ చేశారు.

క్రీడల్లో పాల్గొనేందుకు థాయ్‌ల్యాండ్ వెళుతున్న విద్యార్థినికి చేయూత

విశాలాంధ్ర- కలిగిరి: మండల కేంద్రమైన కలిగిరిలోని కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సీహెచ్ సుష్మి జంప్ రూప్ క్రీడల్లో పాల్గొనేందుకు థాయిలాండ్ వెళ్తున్న సందర్భంగా కలిగిరి మండలం జడ్పిటిసి సభ్యులు పాలూరి మాల్యాద్రి రెడ్డి మరియు కలిగిరి పంచాయతి ఉప సర్పంచ్ పాలూరి కొండారెడ్డి, పాలూరి మాలకొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ విద్యార్థినికి 10,000 వేల రూపాయలు నగదు అందించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జంప్ రూప్ క్రీడల్లో పాల్గొని శ్రద్ధ గా ఆడి గెలుపు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరియు కలిగిరి మండలానికి, కస్తూర్బా స్కూలుకి పిటి మాస్టర్ కి మంచి పేరు తీసుకురావలసిందిగా ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కలిగిరి పంచాయతీ సెక్రటరీలు, కృష్ణారెడ్డి , అశోక్, పాఠశాల ప్రిన్సిపాల్, పిటిమాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై వాలంటీర్లకు అవగాహన

విశాలాంధ్ర- ఉదయగిరి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్వే నిర్వహించడంపై స్థానిక బిట్1 సచివాలయంలో సోమవారం ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల యూనిట్ గా ప్రభుత్వ సిరాభివృద్ధి లక్ష్యాలపై త్వరలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లకు సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు వాలంటీర్లు ఎస్ బి జి సర్వే ఎలా నిర్వహించారు దిశా నిర్దేశం చేశారు మండలంలో ఆధార్ సేవలు ఏపీ సర్వీస్ సేవలు పెంచాలన్నారు. సి ఆర్ యాప్ అప్డేట్ చేసుకుని జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు అనంతరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పై కార్యదర్శులు వెల్ఫేర్ రెసిడెన్సులు డిజిటల్ అసిస్టెంట్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు అన్ని సచివాలయాల సిబ్బంది అందుబాటులో ఉండి నష్టాలను స్థానిక తహశీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలకు తెలియజేయాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేశారు.

చెరువును తలపిస్తున్న మెయిన్ రోడ్లు - వాహన దారుల అగచాట్లు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలో పడుతున్న ఎడతె రిపి లేకుండా పడుతున్న వర్షా నికి మెయిన్ రహదారి రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడి ఎటు చూసినా వాన నీటితో బుర దతో నిండి చెరువును తలి పిస్తున్నాయి. వాహన దారులు గుంతలు కనపడక ప్రమాదానికి గురవుతున్నారు. రాపూరు లోని మద్దు ల మడుగు నాల్గు కూడలి సెంటర్ నెల్లూరు,గూడూరు, వేంక టగిరి, రాపూరు టౌన్ పొయే కూడలిలోని మెయిన్ రోడ్లు దుస్థితి చెరువును తలపిస్తున్నాయని ఇప్పటి కైనా సంబంధిత అధికారులు మరమ్మతులు చేసి వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చిపాల శంకర్ రెడ్డి పేరుతో గ్రంథాలయం ఏర్పాటు:ఏఎంసీ చైర్మెన్

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు పట్టణం లో త్వరలో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి పచ్చిపాల శంకర్ రెడ్డి పేరును పెట్టనున్నారని ఏఎంసీ చైర్మెన్ పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయవార్షికోత్సవ ము కోవూరు లో సోమవారం జరిగింది. ఈయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విజ్ఞానం అందించే లక్ష్యం గా గ్రంథాలయం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో చంద్ర శేఖర్ స్వామి, సాయి, యస్వంత్, సత్య నారాయణ, హెచ్ఎం రజిత్ లైబ్రరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం పాత బిట్రగుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా బోగోలు మండల విద్యాశాఖ అధికారి వి జయంత్ బాబుతో కలిసి పాఠశాలలో ప్రధానమంత్రి అవార్డు కోసం వివిధ రంగాలలోని వినూత్న సేవలకు సంబంధించి పిల్లలకు ఇస్తున్న వృత్తి విద్యా నైపుణ్యాలను వారు పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన 3డి ప్రింటింగ్ అధికారులను అబ్బురపరిచింది పాఠశాలలో జరుగుతున్న వృత్తి విద్య నైపుణ్యతలను జిల్లా అధికారులు వీడియోల ద్వారా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సుధీర్ బాబు సమగ్ర శిక్ష ఏపీవో అద్దంకి ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రావి సీనయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర- మర్రిపాడు: మండల కేంద్రంలోని కేజీబీ విద్యాలయము నందు సోమవారం రోజున ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బాలికలకు వ్యాసరచన వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ ఆటల పోటీలో గెలుపొందిన బాలికలకు ప్రథమా ద్వితీయ తృతీయ బహుమతులు బహుకరించామని ఆమె తెలిపారు. ఈ పోటీలలో బాలికలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలలో పట్టణంలోని పలు కార్యాలయాలతో పాటు విద్యాలయాల్లో కూడా సోమవారం ఘనంగా బాలల దినోత్సవం జరిగింది. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం స్థానిక బాలలకు ప్లేట్లు మిఠాయిలు పంచిపెట్టారు. మండల పరిధిలోని జిచేరుపల్లి పాఠశాలలో మేకపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్లేట్లు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్, మండల విద్యాధికారి షేక్ మస్తాన్ హెరాల్డ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రచార కార్యదర్శి శాంతి కుమారి, మండల కన్వీనర్ కి భాస్కర్ రెడ్డి, ఉదయగిరి గ్రామ ఉపసర్పంచ్ షేక్ ముత్తుజ హుస్సేన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కందుకూరు: విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, చాచా నెహ్రూ స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు అన్నారు. సోమవారం కోవూరు లోని గుత్తికొండ వారి పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో రాణించాలన్నారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటు అందిస్తామన్నారు .విద్యార్థుల చదువుకు, సౌకర్యాలకోసం తన వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. మన దేశానికి తొలి ప్రధాని అయిన జవహర్లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలంటే చాలా ఇష్టమని చిన్న పిల్లలు నెహ్రూను చాచా అని పిలుస్తారని అందుకే నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులకు సర్పంచ్ మాధవరావు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కలిగిరి: కలిగిరి మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలో,జడ్పీ హెచ్ హై స్కూల్ ల,నందు సోమవారం జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికీ తోలి ప్రధాని అయినా జవహర్ లాల్ నెహ్రూ కు చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టమని చిన్న పిల్లలు నెహ్రూ ను చాచా అని పిలుస్తారని అందుకే నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపు కుంటారని తెలిపారు. అనంతరం బాలికలకు వ్యాసరచన వక్తృత్వ మరియు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ ఆటల పోటీలో గెలుపొందిన బాలురకు,బాలికలకు ప్రథమా ద్వితీయ తృతీయ బహుమతులు బహుకరించామని వారు తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం సమ్మిళితం బాలలందరికీ అందిద్దాం

విశాలాంధ్ర - కావలి : నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు అంతర్జాతీయ బాలల వారోత్సవాల సందర్భంగా సోమవారం కావలి పట్టణంలోని లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీనా నాయక్ ప్రో-చైల్డ్ గ్రూప్ అండ్ ఎన్.డి.సి.ఆర్.ఎఫ్ సంయుక్తంగా ముద్రించిన సమానత్వం - సమ్మిళితం బాలలందరికి అందిద్దాం అనే వాల్ పోస్టర్ ను కావలి లోని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని తెలిపారు. నెహ్రు జయంతి నుండి వారం లోజులపాటు బాలల వారోత్సవాలుగా ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. పిల్లలందరూ పనులకు వెళ్ళకుండా బడులకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాధవరెడ్డి, ఏ.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, సి.ఏ.సి.ఎల్. నెల్లూరు జిల్లా కన్వీనర్ మొహమ్మద్ అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్. ఖాదర్ బీ, హ్యాపీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఘని బాషా, గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సోమిశెట్టి బ్రహ్మయ్య, జాగో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జమీర్, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

టెన్నిస్ సింగిల్స్ పోటీలలో శ్రీచైతన్య కు మొదటి స్థానం

విశాలాంధ్ర - కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నవంబర్ 11, 12 తేదీలలో కావలి పట్టణంలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాల లో జరిగిన అంతర్ డిగ్రీ కళాశాలల టెన్నిస్ సింగిల్స్ పోటీలలో కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థి దారా వినోద్ కుమార్ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో కళాశాల యాజమాన్యం వినోద్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ పి. జానకి రామ్, ప్రిన్సిపాల్ పీ.వీ రావులు మాట్లాడారు. తమ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అందువల్లే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి, బహుమతులను విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారని తెలిపారు. ఈనెల 19, 20 తేదీలలో తమిళనాడులోని వెల్ టెక్ యూనివర్సిటీలో జరిగే అంతర్ యూనివర్సిటీ స్థాయి టెన్నిస్ పోటీల్లో వినోద్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రవికాంత్, బోధనా సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కే. తిరుపాల్ పాల్గొన్నారు.

మాట - మంతి కార్యక్రమం

విశాలాంధ్ర- కందుకూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు లు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాలు మేరకు తెలుగుమహిళా రాష్ట్ర అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సూచన మేరకు కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షురాలు దివి సౌభాగ్య ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని 10వ వార్డులో (దివివారిపాలెం , గనిగుంట) "మాటా - మంతి" కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలను చైతన్యవంతులను చేసి తద్వారా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగట్టడం ద్వారా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో మహిళల పాత్ర కీలకంగా ఉండాలనే ఉద్దేశంతో "మాటా - మంతి" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. భూలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయడంలో మహిళల పాత్ర కీలకమని తెలియజేయడానికి "మాటా - మంతి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మ , అధికార ప్రతినిధి దుర్గంపాటి పద్మజ , కందుకూరు నియోజకవర్గం తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి అల్లం సుమతి , కందుకూరు పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముచ్చు రాజ్యలక్ష్మి , కల్లూరి శైలజ తదితరులు పాల్గొన్నారు. గనిగుంట గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని పరిశీలించి తక్షణమే రోడ్లు వేసేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కందుకూరు రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ యస్.యస్.శోభిక ఐఏఎస్ అధికారి గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర- కందుకూరు: ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలుకూరు సర్పంచ్ వీరమల్లి శ్రీను అన్నారు. మండలంలోని పలుకూరు గ్రామంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పలుకూరు సర్పంచ్ వీరమల్లి శ్రీను మాట్లాడుతూ బడి పిల్లలను పని పిల్లలుగా మార్చకుండా వారి తల్లిదండ్రులు వారికి విద్యను అందించేలా చూడాలని ఆయన కోరారు. నెహ్రూ ఆశయాలను ప్రతి చిన్నారి నెరవేర్చేలా ముందుకు సాగాలని ఆయన అన్నారు. చదువులలోనూ ఆటల పాటల్లోనూ రాణిస్తూ వారి తల్లిదండ్రులకు, పాఠశాలకు, పలుకూరు కి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం లోని గోనుపల్లి గ్రా మము లోని మండల ప్రజా పరి షత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో సోమవారం జవహర్లాల్ నెహ్రూ 134వ జయంతి, చిల్డ్ర న్స్ డే పురస్కరించుకొని డాక్టర్ కందుకూరు కృష్ణయ్య రామసుబ్బమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారులు గోనుపల్లి ప్రజా వైద్యులు డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్, రాపూ రు ప్రజా వైద్యులు డాక్టర్ కందు కూరు మస్తాన్ బాబు,మనవడు ఆర్కె డెంటల్ కేర్ డైరెక్టర్ డాక్టర్ కె.వంశీధర్ సంయుక్తంగా పాల్గొ ని ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా నె హ్రూ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాలలోని విద్యార్థు లకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరికీ టూత్ పేస్ట్ టూత్ బ్రేష్, విద్యా సామాగ్రి తదితర వాటిని ఉచి తంగా అందజేశారు. విద్యార్థు లందరికీ బోజనాల సదుపా యం కల్పించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, మాజీ సర్పంచ్ నెల్లూరు శివ కుమార్ రెడ్డి, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు లక్ష్మి, పరం ధామయ్య ,ప్రసాద్, శ్రీనివాసు లు, నరేంద్ర, విజయ లక్ష్మి, రాజేశ్వరి, ప్రభావతి, పాఠశాల సహాయకులు పులగల ఆది లక్ష్మి ,గాలి శంకరమ్మ స్థానికులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చి రెడ్డి పాలెం మండలవిద్యా శాఖ కార్యాలయంలో గ్రంథాలయ వారో త్స వాలను బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎం.దిలీప్ కుమార్ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత నెహ్రూ చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. శనివారం వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలలో ప్రతి పాఠశాలలో పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎస్. హజరత్ బాబు, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్ హంతకులను వదిలివేయడం సరికాదు: బీజేపీ

విశాలాంధ్ర- మనుబోలు: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హంతకులను వదిలేయటం సరికాదని బిజెపి జిల్లా నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం తమనివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ హంతకులపై సానుభూతి అవసరం లేదు.దీని పై నాకు బాధ కలిగిస్తుందన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షిం చాలి, ఉగ్రవాదుల పట్ల అప్ర మత్తంగా ఉండాలి.వ్యక్తిగత అభిప్రా యాలు వేరు ,రాజకీయాలువేరు అని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు నిర్వహి స్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం 57వ రోజు రేబాల గ్రామంలో కోవూరు శాసనసభ్యులు నల్లప రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. రేబాల పంచాయతీ లోని నెహ్రూ కాలనీ, లక్ష్మీపురం ప్రాంతాల్లో ఇంటింటికి పర్యటించి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాల కరపత్రాలు అంద జేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల ఎంతో సంతృ ప్తిగా ఉన్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్ర మాలు అందించ నున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు వాళ్ళ పార్టీకి డిపాజిట్లు సైతం గల్లంత అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సురా శ్రీనివాసులు రెడ్డి డి సి ఎం ఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ఎంపీడీవో నరసింహారావు తదితరులు ఉన్నారు.

జాతీయ పురస్కారం అందుకున్న శేషాద్రి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ యాదవపాళా నికిచెందిన మద్ది బోయిన శేషాద్రి యాదవ్ కు సోమవారం ఢిల్లీలో జాతీయ పురస్కారం లభించింది. ఆల్ ఇండియా బహుజన రైటర్స్ మూడవ జాతీయ సమావేశంలో ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. జెవిఎస్ చారిటబుల్ ట్రస్ట్ తరపున పేద ప్రజలకు విశేష సేవలు అందించినందుకు గాను అవార్డుల కమిటీ ఈయనను జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది శేషాద్రికి అవార్డు రావడం పట్ల బోగోలు మండలంలోని వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి :ఎమ్మెల్యే

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: అధికారులు, ప్రజాప్రతినిధులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం సచివాలయం పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కొట్టాలు ఎస్టీ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ కాలనీలో పలువురు తమకు రోడ్డు వసతి కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరో 5 గృహాల వారు తమ ఇళ్లకు రోడ్డు లేదని తెలపడంతో జగనన్న కాలనీల్లో మీకు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణాలను చేపట్టే విధంగా చూస్తామని హామి ఇచ్చారు. పలువురు రేషన్ కార్డులు, సామాజిక పింఛన్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లను సమస్యలను రివ్యూ పుస్తకంలో నమోదు చేసి అధికారులకు తెలిపి రోజుల వ్యవధిలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సచివాలయంలో మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి తలుపులను తట్టాయని అన్నారు. చిన్న చిన్న కారణాలతో అర్హులకు ఆ సంక్షేమ పథకాలు అందకుంటే నెల రోజుల వ్యవధిలో ఆ సమస్యలను పరిష్కరించి వారికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందచేస్తునన్న సంక్షేమ పథకాలు, సమస్యలపై ఆరా తీసి వాటిని పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదించారు.

కోర్టు తీర్పుతో బీసీలకు అన్యాయం

విశాలాంధ్ర- తోటపల్లిగూడూరు: రిజర్వేషన్ల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో బీసీలకు అన్యాయం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం చేసిన ఎకనామికల్ వీకర్ సెక్షన్స్ కి 10 శాతం రిజర్వేషన్ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్థించడాన్ని జానకి ప్రసాద్ సోమవారం ఖండించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించి సుప్రీం కోర్టు బీసీలకు ద్రోహం చేసిందన్నారు. 55 శాతం జనాభా ఉన్న బీసీలకు 27 శాతం వాటా ఇస్తే, కేవలం 4 శాతంలోపు వున్న అగ్రకులకు ఏకంగా 10 శాతం ఇవ్వడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఈడబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ న్ను సుప్రీంకోర్టు సమర్థించడంపై సంబర పడుతున్న అగ్రవర్ణాలు బీసీలకు రిజర్వేషన్ ఇస్తే దేశవ్యాప్తంగా నిరసనలు ఎందుకు చేశాయో చెప్పాలని జానకి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని బలహీనవర్గాల ప్రజలు అర్థం చేసుకోవాలని అయన కోరారు. భారత దేశంలో బీసీల రిజర్వేషన్ల కోసం పోరాడిందో బీసీలు అర్థం చేసుకోవాలని జానకి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. కుల జనాభా ప్రాతిపదికగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత వుండాలని బహుజన బి ఎస్పి కృషి చేస్తోందని అయన చెప్పారు. బిఎస్పీ కాన్షీరామ్ నాయకత్వంలో పార్లమెంటు ముందు 48 రోజులు పాటు చేసిన ధర్నా ఫలితంగా మండల కమిషన్ 1990లో నాటి ప్రధాని సింగ్ ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేయడం జరిగిందని జానకి ప్రసాద్ చెప్పారు. ఈ నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం చేసిన ఎకనామికల్ వీకర్ సెక్షన్స్ కి 10 శాతం రిజర్వేషన్ నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సమర్థిస్తూ బీసీలకు చేస్తున్న ద్రోహాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని జానకి ప్రసాద్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బిఎస్పి ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వానలకు కావలి పట్టణం వైకుంఠపురంలోని అన్నపుగుంట సమీపంలోని ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సోమవారం వారి గృహాలను సందర్శించారు. ముందు అన్నపుగుంటను, రైల్వే ట్రాక్ ను పరిశీలించారు. ఆ ప్రాంతంలోని 60 కుటుంబాల వారిని పరామర్శించి తమకు శాశ్వత పరిష్కారం కల్పించాలని అక్కడి నుంచే కావలి కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. అలాగే అన్నపుగుంటను త్వరితగతిన మున్సిపల్ అధికారులు క్లీన్ చేయాలని, అదేవిధంగా రైల్వే జిఎం తో మాట్లాడి మూడవ లైను ఏర్పడక ముందు ఉన్న పాత కాలువలు పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు నిర్మాణం చేపట్టి ఇరువైపులా డ్రైన్ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమాలను చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తదుపరి శివ సుబ్బరామయ్య గిరిజన కాలనీలో ముంపుకు గురైన గిరిజనులను మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉంచిన విషయాన్ని తెలుసుకొని వారి వద్దకు వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ప్రజల అయోమయ స్థితిని తెలుసుకొని తమకు అండగా ఉంటానని వారికి ధైర్యం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కూరపాటి శ్రీనివాసులు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాక కార్యదర్శి దార్ల శివకుమార్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేటూరి శివ, ముఖ్య నాయకులు దామ మల్యాద్రి, బెజవాడ రవీంద్ర, పల్లపు మోహన్, లక్ష్మి నారాయణ, ఇంటూరి భాస్కర్ నాయుడు, కరసాల భాస్కర్ నాయుడు, రవీంద్ర, ఉప్పాల మాలకొండయ్య, శివ, మల్లి రమణయ్య, సింగమనేని హరిబాబు, గండికోట శీను, ఈగ సతీష్, ఎలితోటి లక్ష్మణ్, ఇండ్ల నగేష్, తిరువీధుల మస్తాన్, మాకాని ముసలయ్య, శివ నారాయణ, కొండయ్య, సాయి, జయంపు మాలకొండయ్య, ఉప్పలపాటి సుబ్బరాజు, పాల్గొన్నారు.

మహావిష్ణువు అయ్యప్ప ఆలయాలకు రూ.22,516 విరాళం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దుల మడుగు సమీపంలో వెలసిన మహావిష్ణువు అయ్యప్ప దేవాలయాలకు సోమవారం రాపూరు మండలం లోని పంగిలి గ్రామానికి చెందిన దెవళ్లనరసింహులు-చిన్నమ్మ కుమార్తె దెవళ్ల కల్పన (సాఫ్ట్‌వేర్ హైదారాబాద్) మహా విష్ణువు ఆలయానికి రూ.116, అయ్యప్ప ఆలయానికి రూ.11,200, ఆంజనేయ స్వామికి రూ.11,200, దేవాలయానికి 22,516 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు దాతలు నగదు రూపంలో అందించారు.

తెలుగు లైబ్రరీకి ఖురాన్ గ్రంథం బహూకరణ

విశాలాంధ్ర-రాపూరు: పాఠకుల కోసం ఖురాన్‌ను (తెలుగులో) సోమవారం గ్రంథాలయం లో ఇన్‌చార్జి ధనమ్మకు ఆర్న వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ పఠాన్ నూరేనభి అందించారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ హిందూవులకు భగవద్గీత, ముస్లింల కు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్‌లు పవిత్ర గ్రంథాలు అని, అన్ని గ్రంథాలు జనజీవనం సత్ప్రవర్తన, మంచి బోధిస్తాయని తెలిపారు.

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 133 వ జయంతిని పురస్కరించుకొని డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా భవన్ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమా లలు వేసి ఆయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పేదలకు అల్పాహారం వాటర్ ప్యాకెట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు భారతదేశ విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడంలో నెహ్రూ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీవి శేషారెడ్డి, పీసీసీ సభ్యులు టి,బాలసుధాకర్, కిసాన్ అధ్యక్షులు ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, సీటీ ఇంచార్జ్ ఫయాజ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పప్పర్తి గణేష్ బాబు, మైనారిటీ అధ్యక్షులు అల్లావుద్దీన్, మహేష్ రెడ్డి, యస్‌సి సెల్ అధ్యక్షులు పవన్ కుమార్ రాజేష్ రెడ్డి, రామకృష్ణ, సాయికృష్ణ, మాభాషా, మున్నా హరిబాబు,ఫైజుల్లా పాల్గొన్నారు.

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: చిల్డ్రన్స్ డే సంధృంగా మాగుంట శరత్ చంద్ర రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మన ఊరు మన బాధ్యతలో భాగంగా కర్నాలమిట్ట మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు ప్రత్యేకంగా ముద్రించిన నోట్ బుక్ లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి బాబు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు వారిపైనే ఆధారపడి ఉందన్నారు. ప్రతిఒక్క విద్యార్థిని విద్యార్థులు వారికి ఆసక్తి ఉన్న రంగాలలో రాణించి ఉన్నతమైన స్థాయిలో నిలవాలని అందుకు అనుగుణంగా తమ వంతు సహాయం చేసేందుకు మాగుంట శరత్ చంద్ర రెడ్డి ఎమ్. యస్. ఆర్ సేవా సమితిని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, నిషాద్, రుపక్, సాయి రామ్, వంశీ కృష్ణ, శివా రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర- రాపూరు: గ్రంథాలయంలో నెహ్రూ జయంతి సందర్భంగా గ్రంథాలయంలో గ్రంథాలయ ఇన్‌చార్జి ధనమ్మ గ్రంథాలయం లో పాఠకులతో నెహ్రూ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ధనమ్మ మాట్లా డుతు నెహ్రూ జయంతి మరియు చిల్డ్రన్స్ డే సందర్భంగా గుడ్ షప్ప్ పాఠశాలకు వెళ్లి పిల్లలతో నెహ్రూ కు వందనం సమర్పించారు. గ్రంథాలయం వారోత్సవాల సందర్భంగా జరగబోయే వారో త్సవాలకు ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆహ్వానించి పిల్ల లకు చాక్లెట్లు పంపిణీ చేశామని గ్రంథాలయం ఇన్‌చార్జి ధనమ్మ తెలిపారు.

కొలనుకుదురు ఎస్టీ కాలనీని సందర్శించిన తహశీల్దారు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామ ఎస్టి కాలనీని మండల తహశీల్దారు సుధీర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు అల్పపీడనం భారీ వర్షాల దృష్ట్యా పలు సూచనలు సలహాలు చేశారు. భారీ వర్షాల వల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా వీఆర్‌ఏ, వీఆర్వోలతో పాటు తహశీల్దా ర్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలైన బద్దివోలు, కట్టువపల్లి, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగేశ్వరావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో సంగం మండలం కోలగట్ల గ్రామం ఎస్సీ కాలనీలో వర్షాలు కారణంగా ఏర్పడిన గుంతలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులపై సోమవారం స్థానిక అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. సరైన డ్రైనేజీ కాలవలు లేకపోవడం వల్ల మురుగునీరు మొత్తం రహదారులపై నిలిచి ఈ ప్రాంతంలో విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంగం మండల నాయకులు హాజరత్, పనింద్ర, నవీన్, చిన్నయ్య, వెంకట రమణయ్య, వెంకటరమణయ్య, చిన్న పెంచలయ్య, రాజా పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా నేడు 34వ డివిజన్, జె.వి.ఆర్. కాలనీ లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో నెల్లూరు రూరల్ టీడిపి మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ బాషా, వారి మిత్రులు చేరారు. ఎన్నికలవేళ మాత్రమే రాజకీయా లు, మిగతా సమయాలలో ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్ర మాలు అర్హులకు అందజేత, అభివృద్ధికార్యక్రమాల సాధన లక్ష్యంగా ముందుకు సాగుతామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఎంత ముఖ్యమో కార్యకర్తల సంక్షేమం తమకు అంతే ముఖ్యం అన్నారు. పార్టీలో కొత్తగా చేరినవాళ్ళు, మొదటి నుండి పార్టీకోసం కష్టం చేసిన వారు అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలని ప్రతీ గడపకూ చేరేలా పని చేయాలన్నారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిపై నెల్లూరు రూరల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఫామీద, డివిజన్ అధ్యక్షులు షేక్ మస్తాన్, షేక్ రియాజ్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వరద ముప్పు ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు రాకుండా తక్షణ చర్యలు తీసు కుంటున్నామని నగర పాలక సంస్థ కమిష నర్ హరిత తెలియజేసారు. స్థానిక వైఎస్సార్ కాలనీ, శ్రామిక నగర్, రెవెన్యూ కాలనీల్లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి కమిషనర్ సోమవారం పర్యటిం చారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న కల్వర్టులు, కాలువలకు త్వరితగతిన మరమ్మతులు ప్రారంభించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వరద నీరు నిలవకుండా అన్ని లోతట్టు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టాలని, అవసరమున్న ప్రాంతాల్లో మోటార్ల ద్వారా నీటిని తోడివేయాలని సూచించారు. వరద ప్రభావానికి గురైన ప్రాంతాలను గుర్తించి వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వరద ప్రభావ సమస్యలను స్థానిక సచివాలయం లేదా కార్పొరేషన్ కు సమాచారం అందించి తగిన సహాయం పొందాలని కమిషనర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, ఆరోగ్య విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎట్టకేలకు వీరంపల్లి రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం వీరంపల్లి రోడ్డు గత కొంతకాలంగా గుంతల మయంగా మారి వాహన చోదకులు పడి లేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.. ఈ మార్గం గుండా నడిచే వాహన చోదుకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎట్టకేలకు స్పందించి రోడ్డు సమస్యకు పరిష్కారం చూపడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరంపల్లి మెయిన్ రోడ్ వద్ద పెద్ద గుంతలు పడి వాహనాల రాకపోకలు ఇబ్బంది కలుగుతుంటే వీరంపల్లి మాజీ సర్పంచ్ సురేంద్ర రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశంతో గుంతలను దగ్గరుండి కంకర, తారు మిక్సింగ్‌తో పూడ్చారు. కాకాణి ముఖ్య అనుచరుడిగా వుంటూ, పంచాయతీలో అధిక మెజారిటీ తీసుకొచ్చిన సురేంద్ర, మంత్రి కాకాణి చాలా కీలకంగా వున్నారు. కాకాణి అడుగు జాడల్లో నడుస్తూ గ్రామంలో ఏ సమస్యలు వచ్చినా వాటిని దగ్గరుండి పరిష్కరిస్తున్నారు. ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్య రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్రస్వామి నెల్లూరు జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడంలో భాగంగా సోమవారం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. డిప్యూటీ స్పీకర్ రాకను పురస్కరించుకుని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామికి కమిషనర్ వివరించారు.

సచివాలయానికి కలర్ ప్రింటర్ బహుకరణ

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలోని మోచర్ల గ్రామ సచివాలయానికి కలర్ ప్రింటర్ ను స్థానిక 3వ వార్డు మెంబర్ ఊరుపల్లి కోటమ్మ సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా కోటమ్మ నూతన కలర్ ప్రింటర్ ను గ్రామ సర్పంచ్ యాకసిరి జయమ్మకు సచివాలయ కార్యాలయంలో సెక్రటరీ సమక్షంలో అందజేశారు. ప్రస్తుతం సచివాలయానికి బ్లాక్ అండ్ వైట్ కలర్ ఉన్నప్పటికీ , ఒకే ప్రింటర్ ఉండటం వలన ప్రజాసేవకు కొంత ఆలస్యం జరుగుతూ ఉండటం, కలర్ ప్రింటింగ్ కు అవకాశం లేకపోవడంతో సమస్యను గుర్తించిన వార్డు మెంబర్ కోటమ్మ ఈ అధునాతన కలర్ ప్రింటర్ ను బహుకరించారు. ఈ ప్రింటర్ ను సచివాలయానికి అందించడం వలన ప్రజలకు సచివాలయ సేవలు వేగవంతంగా అందడమే కాకుండా , మల్టీకలర్ లో సర్టిఫికెట్ లను అందించే వీలు ఉంటుంది. సెక్రటరీ జలదంకి ఇషా మాట్లాడుతూ సచివాలయానికి కలర్ ప్రింటర్ బహుకరించిన వార్డు మెంబర్ కోటమ్మకు సచివాలయ సిబ్బంది తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కీర్తి కృష్ణ , వెల్ఫేర్ అసిస్టెంట్ మహిత రెడ్డి, వి.హెచ్.ఏ ఝాన్సీ, ఏ.ఎన్.ఎం అనిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమతి తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఆస్పత్రికి స్కానింగ్ పరికరాలు

విశాలాంధ్ర- ఉలవపాడు: ప్రతిరోజూ ఉలవపాడు ఆసుపత్రికి సింగరాయకొండ, ఉలవపాడు, గుడ్లూరు, కావలి మండలాల నుండి ప్రజలు వస్తు ఉంటారు. ముఖ్యంగా గర్భవతులు స్కానింగ్ కోసం ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగానే.. వారు వెంటనే స్పందించి , ఉలవపాడు ఆసుపత్రికి స్కానింగ్ మిషన్ వచ్చేలా గట్టిగా ప్రయత్నం చేసి సఫలం అయ్యారు. బుధవారం రోజు మన ఆసుపత్రికి స్కానింగ్ మిషన్ వస్తుంది. కాన్పుల సమయం లో బిడ్డ గుండె ను జాగ్రత్తగా గమనించడానికి అవసరం అయిన సిటీజి మిషన్ ను తన సొంత నిధులతో అందించడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే లక్షా పదిహేడు వేలు విలువ చేసే కొత్త సిటీజి మిషన్ ను ఆసుపత్రికి స్థానిక నాయకులు, సిబ్బంది సమక్షంలో సోమవారం అందించారు. సిటీజి మిషన్, స్కానింగ్ మిషన్ ల రాకతో ఉలవపాడు ఆసుపత్రి లో గర్భవతులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి వీలవుతుంది. రక్తంలో అన్ని రకాల కణాలను పరీక్షిం చడానికి అవసరం అయిన సెల్ కౌంటర్ మిషన్ ని కందుకూరు ఆసుపత్రి నుండి ఉలవపాడు ఆసుపత్రికి ఇప్పించారు. ఆసుపత్రి మీద ప్రత్యేక శ్రద్ధతో మూడు ముఖ్య మైన పరికరాలు ఆసుపత్రికి ఇప్పించిన ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డికి తమ ఆసుపత్రి తరపున, నాలుగు మండలాల గర్భిణుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

నేటి చిన్నారులపైనే దేశ భవిష్యత్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ భవిష్యత్తు నేటి చిన్నారుల పైనే ఉందని కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్య పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నెల్లూరు లోని రేబాల లక్ష్మీ నరసారెడ్డి స్మారక భవనం (టౌన్ హాల్)లో మాజీ భారత ప్రధాని జవహర్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పురస్కార ప్రదానో త్సవం ఘనంగా జరిగింది. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్. రామచంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థుల లోని సృజనా త్మకత, శాస్త్రీయ దృక్పథం, సహజజ్ఞానం పెంపొందించేందుకు పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈకార్యక్రమంలో కేతా సుధాకర్ రెడ్డి, కె. మురళీమోహన్ రాజు, ఎస్.వి. రమేష్ బాబు, ముదిగొండ శ్రీనివాసులు, షేక్ రియాజ్ బాషా, తమ్మినేని పాండు, వై.చంద్రశేఖర్ రెడ్డి, పి.వి.రెడ్డి, రాచపాలెం రఘు, కృష్ణారెడ్డి, డాక్టర్ పి.పెంచలరావు పాల్గొన్నారు.

మధుమేహంపై నిర్లక్ష్యం వద్దు: జడ్పీ సీఈవో

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం సందర్భంగా సుధీర్ డైయాబిటీస్ సెంటర్, పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కస్తూరిబా కళాక్షేత్రంలో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీ సీఈవో చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 నిర్వహిస్తారని మధుమేహం నియంత్రణ కోసం కృత్రిమ ఇన్సులిన్ కనుగొన్న శాస్త్రవేత్త ఫెడరిక్ బాంటింగ్ జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజున జరుపుకుంటున్నారని, మధుమేహంపై నిర్లక్ష్యం చేయవద్దని, చాపకింద నీరులా ప్రపంచ మానవాళిని భయ భ్రాంతులకు గురి చేస్తున్న వ్యాధి మధుమేహం, అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారి నుండి అరవై ఏళ్ల వృద్ధుడు ఈవ్యాధి బారిన పడుతున్నారని, దీంతో మధుమేహం ఒక అంతర్జాతీయ సమస్యగా పరిగణించి, వైద్య రంగానికి కొత్త సవాలు విసురుతోందని, ఒకనాడు కలరా, మలేరియా, ఆటలమ్మ వంటి అంటువ్యాధులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసాయని, ఇవి సోకితే ఆప్రాంత వాసులంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగించాల్సిందేనని, అయితే ఈవ్యాధులను, ఆధునిక వైద్యశాస్త్రం చాలావరకు కట్టడి చేసిందని, అలాంటి ప్రాణాంతక వ్యాధిలా మారిన మధుమేహాన్ని నిర్మూలించడం ఒక సవాలుగా మారిందని, ఇది అంటువ్యాధి కాక పోయినప్పటికీ, ఒక కుటుంబం లోని వ్యక్తికి ఉన్నట్లయితే కొన్ని తరాలపాటు ఈవ్యాధి వస్తుందని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారని, అందువల్ల ఈవ్యాధిని నిర్లక్ష్యం చేస్తే కుటుంబాలకు కుటుంబాలతో పాటు, దేశాలకు దేశాలు, చివరకు ప్రపంచం యా వత్తు అతలా కుతలమై పోవడం ఖాయమని ఐక్య రాజ్య సమితి హెచ్చరిస్తుందని, అందు కే నవంబర్ 14వ తేదీన అంతర్జాతీయ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, దీని నిర్మూలనకు సుధీర్ దయాబిటీస్ సహకారంతో, పిఎంపి అసోసియేషన్ ప్రజలకు వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ప్రతి ఒక్కరూ షుగర్ వ్యాధి ఉందా లేదా అని తెలుసుకొని, షుగర్ వ్యాధి ఉన్నట్లయితే, క్రమం తప్పకుండా మందులు వాడుతూ, ఆహారం నియమాలు పాటించినట్లయితే ఈవ్యాధికి గురికాకుండా ఉండగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో యన్.వై.కె కోఆర్డినేటర్ ఏ.మహేందర్ రెడ్డి, సెట్నెల్ సీఈఓ డి.పుల్లయ్య, ఎన్జీవో కోఆర్డినేటర్ సహదేవయ్య, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విక్రమ్ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్, పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, శ్రీనివాసరావు, ఆగ్నేష్ ఎన్జీఓ అధ్యక్షులు కె.వి.రమణయ్య పాల్గొన్నారు.

విద్యార్థినిపై లైంగిక దాడి పట్ల మంత్రి సీరియస్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లాలో ఇటీవల ఓవల్ 14 స్కూల్ లో బాలిక పై జరిగిన అత్యాచారయత్నంలో దోషిగా నిర్ధారించిన పి.ఆర్.ఓ.తో పాటు, స్కూల్ యాజమాన్యంపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఘటనపై స్పందించారు. ఓవల్ 14 స్కూలును ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే అంశాన్ని పరిశీలించి, స్కూల్ లో చదువుకునే పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవలసిందిగా విద్యాశాఖ అధికారులను మంత్రి కాకాణి కోరారు. పిల్లలపై లైంగిక దాడికి పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించారు. అరెస్టు చేయడం రిమాండు కు తరలించడం, బెయిలుపై విడుదల కావడం లాంటివి కాకుండా, బాలికల పట్ల, స్త్రీల పట్ల అనుచిత వైఖరితో ప్రవర్తించాలంటేనే, భయం కలిగే విధంగా చర్యలు ఉండాలని కాకాణి వ్యాఖ్యానించారు.

ఓవెల్ స్కూలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు బాధిత తల్లి, ప్రజా సంఘాల నేతల వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఓవెల్ స్కూల్లో జరిగిన ఘటనకు సంబంధిం చి స్కూలు యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధిత విద్యార్థి తల్లి తో పాటు పలు ప్రజాసంఘాల నేతలు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ చక్రధర్ బాబుకు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్లో జరిగిన ఘటన అత్యంత అమానుషమని దారుణం అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుం దా స్కూల్ ప్రిన్సిపాల్ ను కూడా బాధ్యులుగా చేయాలని స్కూలు యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు చేతులెత్తి బాధిత తల్లి వేడుకుంది.

నిర్దిష్ట గడువులోపు పరిష్కరించండి

- భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడువులోపు సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించి గడువు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ విభాగం ఉన్నతాధికారి తమకు సంభందించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేసారు. స్పందన వేదికలో 15 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువులోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. భారీ వర్షాలకు నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భాల్లో యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచిం చారు. కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా అందుకున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళారుల బెడద నుండి కాపాడాలి

- మత్స్యశాఖ జాయింట్ కమిషనర్‌కు గిరిజనుల వినతి

విశాలాంధ్ర- రాపూరు: గత కొద్ది రోజులు గా రాపూరు లోని పెద్ద చెరువులో చేపల పట్టే విషయం లో చేపల సొసైటీ సభ్యులైన గిరిజనుల మైన తమను దళారులు చేపలు పట్టనీక పోవడంతో మత్స్య శాఖ అధికారి సురేష్ బాబుకు అనేక సార్లు ఫిర్యాదు చేసి వినతి పత్రాలు అందిం చామని తమకు న్యాయం చేస్తానని చెప్పడమే గాని గత 25 రోజులు నుండి న్యాయం చేయకుండా తమ కడుపు కొడుతున్నాడని తమకు వ్యవ సాయ ఇతర భూములు లేవని, రాపూరు పెద్ద చెరువులో చేపలు పట్టే జీవనం సాగిస్తున్నామని, తమ జీవనోపాధికి చేపలు పట్టుకు నేం దుకు వీలు లేకుండా ఎవరూ చెరువులో చేపలు పట్ట కూడదని పోలీసు లకు అధికారి ఫిర్యాదు చేశారని తమ గిరిజనుల కడుపు కొడుతు న్నారన్నారు. గత 20 రోజుల నుండి ఒక పూట తింటే ఇంకొక పూట పస్తులు ఉంటున్నామని, దయచేసి మత్స్య సొసైటీ సభ్యులైన గిరిజనులైన తమకు చెరువులో చేపలు పట్టేందుకు అనుమతించాలని జిల్లా మత్స్య శాఖ జాయింట్ కమిషనర్‌కు రాపూరు పెద్ద చెరువు చేపల సొసైటీ డైరెక్టర్లు, సభ్యులు వినతిపత్రం అందించారు.

పొలాలను తలపిస్తున్న గ్రామాల వీధి రోడ్లు

విశాలాంధ్ర- రాపూరు: చినుకు పడితే చిత్తడి చిత్తడి గా బురద మయంతో పల్లెల్లోని వీధులు మారుతు న్నాయి. గ్రామాల్లోకి పోయే రోడ్లు పొలాలను తలపి స్తున్న వీధుల్లో బురదతో పల్లెవాసులు అనారోగ్యం పాలవుతున్నారు. రాపూరు మండలం లోని బొజ్జన పల్లి సచివాలయ పరిధిలోని బొజ్జన పల్లి లోని వీధుల్లో బురదతో నివాసస్తులు, పిల్లలు పెద్దలు కూడా జ్వరాల బారిన పడుతున్నారని అధికారులు స్పందించి వీధుల్లో నీరు నిల్వకుండా చేసి తమ ఆరోగ్యం కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే చొరవతో నిర్వాసితులకు సాయం



విశాలాంధ్ర- కోవూరు: పడుగుపాడు స్టవ బీడీ ప్రాంతంలో ఉన్న సంచార జాతిఇల్లు లోవర్షం కు నీట మునిగిన కుటుంబాలను మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చొరవ తో గుర్తించి వైసీపీ నాయకులు, అధికారులు బాధితులను సురక్షిత ప్రాంతా లకు చేర్చి, కావలసిన భోజనం ఏర్పాట్లు చేపట్టారని డిఏఏబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. వీరికి ప్రభుత్వం గాంధీ గిరిజన కాలనీలో వైస్సార్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి ఉన్నారని, ఇండ్లు నిర్మాణదశలో ఉన్నందున 30కుటుంబాలు ఇక్కడే తాత్కాలిక గృహాల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ మూర్తి, జడ్పీటీసీ కవరగిరి శ్రీలత, జల జీవన్ మిషన్ గోపి రెడ్డి, స్థానిక ఎంపీటీసీ బాబు రావు, వార్డు సభ్యులు గోపి, నాగమ్మ, షేక్ రిహానా, జలజీవన్ డైరెక్టర్ రవీంద్ర, వైసీపీ నాయకులు, ప్రసాద్, ఆరిఫ్, బాల వీరయ్య, శ్రీనివాసు లు పాల్గొన్నారు.

మినుము పంట పరిశీలించిన ఏవో

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామం లో గ్రామ సర్పంచ్ ఇరుపని సతీష్, గ్రామ రైతులతో కలిసి మినుము పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుము పంట వేసి నెల రోజులు అయినది కనుక ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ముందుగా పొలంలో నీళ్లు నిలబడకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చుండి రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సహాయకులు సీ హెచ్.రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

ఏపీకి రాహు-కేతువుల్లా బాబు..పవన్

- టీడీపీ ఎల్లో మీడియా తోడు దొంగలు
- ఉచిత పంటల బీమా అమలులో దేశానికే ఏపీ రోల్ మోడల్
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు టెండర్లు పిలిచాం
- మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: రైతు కోసం ఎంతో చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి టీడీపీ - ఎల్లో మీడియా పనిగట్టుకుని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి మండిపడ్డారు. వీరికి పవన్ కల్యాణ్ వంతపాడుతూ, వారికి తానాతందానా అంటున్నాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు-పవన్ కల్యాణ్ లు రాష్ట్రానికి రాహు-కేతువుల్లా తయారై, రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్నారని కాకాణి మండిపడ్డారు. ప్రీమియంకు సంబంధించి, ఒక్క రూపాయి కూడా రైతుల దగ్గర నుంచి తీసుకోకుండా, ఉచిత పంటల బీమా అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఆ విషయాన్ని ఏనాడూ రాయని ఎల్లో ఈనాడు, 'బీమా ఆశలపై నీళ్ళు..'అంటూ కొంతమందికి బీమా సొమ్ము అందలేదంటూ రాతలు రాయడాన్ని మంత్రి కాకాణి తప్పుబట్టారు. ఇదే ఈనాడు గతంలో అనర్హులైన రైతులకు బీమా సొమ్ములు ఎలా ఇస్తారని రాతలు రాసిందని, ఇప్పుడు అర్హులైన రైతులను గుర్తిస్తుంటే.. అనర్హులకు అందలేదని మళ్ళీ అడ్డగోలు రాతలు రాయడం ఈనాడు రామోజీకే చెల్లిందని విమర్శించారు. రైతుల నుంచి ఒక్క నయా పైసా తీసుకోకుండా పూర్తిగా ఉచిత పంటల బీమాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. చంద్రబాబు, ఎల్లో మీడియా తోడు దొంగలుగా తయారై.. ప్రభుత్వంపై బురదచల్లుతున్నారని మండిపడ్డారు.

ఎడగారు సీజన్లో క్రాఫ్ హాలిడే ప్రకటించిన అన్నదాతలు

రబీసీజన్లో అయిన పూర్తి సాగు సాగేనా?

విశాలాంధ్ర- కొడవలూరు: కొడవలూ రు ఇరిగేషన్ సెక్షన్ పరిధిలోని రైతులు ఎడగారు సీజన్లో అన్నదాతలు సగానికి పైగా క్రాఫ్ హాలిడే ప్రకటించారు. సెక్షన్ పరిధిలో కొడవలూరు, విడవలూరు మండ లాలు వున్నాయి. ఈ సెక్షన్ పరిధిలో దాదాపుగా 40 వేల ఎకరాలు సాగులో వున్నాయి. 4వ బ్రాఫ్ నుంచి 19వ మైలు ఆయుకట్టు, నాఛల్ వరకు చివరి ఆయుకట్టు వుంది ఈస్టన్ ఛానల్ సెక్షన్ పరిధిలో షుమారుగా 20 ప్రధాన కాలువలు వున్నాయి ఛానల్ పరిధిలో పదులసంఖ్యలో కాలువలు వున్నాయి. ఈ పరిధిలో 40వేల ఎకరాలు సాగులో వున్నాయి. అన్నదాతలు అరుకాలం పాటు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపో వడం కారణం అయితే ధాన్యం కొనుగోలు ద్వారా సేకరించిన ధాన్యానికి ప్రభుత్వం రైతుల ఖాతాలో నగదు జమ కాక పోవడం మరో కారణం. సెక్షన్ పరిధిలో చౌకుచర్ల, వారిని, వావిళ్ల, విడవ లూరు గ్రామాలలో నాలుగు చెరువు లు వున్నాయి. అందులో వావిళ్ల చెరువు అక్రమ ణలకు గురి కావడంతో నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. అన్నదాతలు కష్టపడి పండించే ధాన్యా నికి గుట్టుబాటు ధర లేకపోవడంతో పలువురు రైతులు అప్పులు పాలు అవుతు న్నారు. రైతులు ప్రస్తుతం 3పుట్లకు ధాన్యం పండిస్తున్నారు. గతంలో 4నుంచి 5పుట్లకు పైగా ధాన్యాన్ని పండిం చేవారు. ఎకరాల సాగు చేయా లంటే ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. సోమశిల నుంచి కనిగిరి రిజర్వాయర్ ద్వారా సంపృద్ధిగా సాగునీరు సాగుకు నీరు అందిస్తున్న రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించడం రైతుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రైతులు పూర్తి స్థాయిలో సాగుచేసుకోవాలని ఏఇపి పార్థసారధి తెలిపారు. రైతులు రబీసీజన్లో కొడవలూరు సెక్షన్ పరిధిలోని 40 వేల ఎకరాలు సాగు చేసుకోవాలని ఇరిగేషన్ ఏఈ పార్థసారధి సూచించారు. రైతులకు అధికారులందరు అందుబాటులో ఉంటామని, సంపృద్ధిగా సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు.

భాగ్యరాజ్ కుటుంబానికి పలువురి పరామర్శ

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: మండలంలో ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న తిమ్మన భాగ్యరాజా ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృత దేహాన్ని పలువురు సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పోలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నవ్వేరు బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసరెడ్డి, బుచ్చి నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి భాగ్యరాజు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు అశ్రిత నివాళి తెలిపారు. మృతదేహాన్ని సిపిఎం నాయకులు జొన్నలగడ్డ వెంకట్ రాజు, మల్లికార్జున, గండ వరపు శ్రీనివాసులు, సురేష్ , మాధవ్, శ్రీనివాసులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆ సంస్థ సిబ్బంది కోటేశ్వరరావు, రమణయ్య, చిన్న, మహేష్ పరామర్శించారు. కోవూరు శాసనసభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి చరవాణి ద్వారా సంతాప వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డిపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సంతాపం తెలిపారు. వైసీపీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, పలు పార్టీల మండల అధ్యక్షులు సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అపోలో హాస్పిటల్స్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు

- పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి
- మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిల్డ్రన్స్‌డే వేడుకల్లో భాగంగా అపోలో ప్రాంగణం పిల్లల ఆట పాటలతో శోభాయ మానం గా మారింది. శిశు వైద్యులు సిబ్బంది నర్సులు పిల్లలతో ఆడి పాడారు. అపోలో ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ రూప,డాక్టర్ రఫీ పిల్లల ఆరోగ్యం గురించి పలు సూచన లను తల్లిదండ్రులకు అందించారు. అనంతరం నెల్లూరు అపోలో స్పెషాలిటీ సూపర్డెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని అన్నారు. వారికి చిన్నతనం నుంచే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పై ఉందని వారికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రుల పైనే ఉందని, ప్రతి తల్లి తండ్రి కూడా పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక దృష్టి సాధిం చాలన్నారు. ఈ వేడుకలలో అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ పరిధిలోని 17 డివిజన్‌లో వెలగ చెట్టు సంఘం గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల ఇళ్లల్లోకి నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులను సిపిఎం 17 డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిపిఎం నాయకులు కట్టా సతీష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా వర్షాలు పడుతుండటంతో వెలగ చెట్టుసంఘం ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇక్కడ నివసించేవారు. వారంతా రోజువారి కూలీలుగా పని చేస్తున్న కార్మికులని, ఈ సమస్యను స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధా ఇరిగేషన్ అధికారులకు తెలపడంతో వారు ఇక్కడికి వచ్చి తాత్కాలికంగా ఈ సమస్యను పరిష్కరించారు సిపిఎం 17వ డివిజన్ కార్యదర్శి కట్టా సతీష్ మాట్లాడుతూ సమస్యలను వెంటనే పూర్తిగా పరిష్కరించాలని ఇప్పటికే ఈ సమస్యల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

CHANGE OF NAME

I, KONJETI CHINA VENKATA RAMNAIAH(Old Name) son of KONJETI OBULU SETTY residing at Flat No.207,M K Residency, Sivalayam Street,Old Town,KAVALI, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as

KONJETI CHINA VENKATA RAMANAIAH (New Name)

hereafter call all purpose in future